సన్న బియ్యం పంపిణీని పారదర్శకంగా చేపట్టాలి

● కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఎమ్మెల్యే జైవీర్‌రెడ్డి


తిరుమలగిరి(సాగర్) : పేదలకు సన్నబియ్యం పంపిణీ చేస్తున్న కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఎమ్మెల్యే కుందూరు జైవీర్‌రెడ్డి

తిరుమలగిరి(సాగర్), ఏప్రిల్ 2: ప్రభుత్వం పేదలకు రేషన్‌షాపుల ద్వారా అందిస్తున్న సన్న బియ్యాన్ని పారదర్శకంగా పంపిణీ చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఎమ్మెల్యే కుందూరు జైవీర్‌రెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని రేషన్ దుకాణంలో సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే కుందూరు జైవీర్‌రెడ్డితో కలిసి ప్రారంభించి మాట్లాడారు. సన్న బియ్యం పంపిణీలో అవకతవకలు జరుగకుండా, తూకం సరిగా ఉండేలా చూడాలన్నారు. రేషన్‌కార్డుల పంపిణీ నిరంతర ప్రక్రియ అని కొత్త రేషన్‌కార్డుల కోసం ప్రజలు మీసేవా కేంద్రాల్లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అంతకుముందు మండలంలో చేపట్టిన భూమి రెగ్యులరైజేషన్ పైలట్ ప్రాజెక్టు, ప్రభుత్వ సంస్థలకు భూమి కేటాయింపు, వివిధ అభివృద్ధి కార్యక్రమాల అమపై కలెక్టర్, ఎమ్మెల్యే తాసీల్దార్ కార్యాలయంలో మండల అధికారులతో సమీక్ష నిర్వహించారు. కార్యక్రమంలో సబ్ కలెక్టర్ నారాయణ్‌అమిత్, ఏపీడీ శారద, మాజీ జడ్పీటీసీ లింగారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ శేఖర్‌రెడ్డి, వైస్ చైర్మన్ శేఖర్, హౌసింగ్ పీడీ రాజ్‌కుమార్, అధికారులు పాల్గొన్నారు.

త్రిపురారంలో..

త్రిపురారం: మండలంలోని నీలాయగూడెం గ్రామపంచాయతీ పరిధిలోని గంటారావు క్యాంపు గ్రామంలో రేషన్ షాపుల ద్వారా సన్నబియ్యం పంపిణీని ఎమ్మెల్యే కుందూరు జైవీర్‌రెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో తాసీల్దార్ గాజుల ప్రమీల, ఎంపీడీఓ కునిరెడ్డి విజయకుమారి, నాయకులు అనుముల శ్రీనివాస్‌రెడ్డి, ధనావత్ భాస్కర్ నాయక్, బిట్టు రవికుమార్, మర్ల చంద్రారెడ్డి, అల్లంపల్లి జానయ్య, గోపగాని మాధవి పాల్గొన్నారు.

లాభాల బాటలో డీసీసీబీ

● చైర్మన్ కుంభం శ్రీనివాస్‌రెడ్డి

మాట్లాడుతున్న డీసీసీబీ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి

నీలగిరి, ఏప్రిల్ 2 : జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ లాభాల బాటలో పయనిస్తున్నదని డీసీసీబీ చైర్మన్ కుంభం శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. బుధవారం డీసీసీబీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గతేడాది కంటే ఈ సంవత్సరం రూ.12.31 కోట్ల లాభాలు గడించినట్లు పేర్కొన్నారు. సహకార లక్ష్మి, సహకార సమృద్ధి స్కీమ్‌ల ద్వారా రైతుల నుంచి సుమారు రూ.100 కోట్ల డిపాజిట్లు సేకరించినట్లు తెలిపారు. గతేడాది రూ.23,00 కోట్ల వ్యాపారాలు చేసి రూ.30 కోట్ల లాభాలు సాధిస్తే ఈ సంవత్సరం రూ.2850.81 కోట్ల లావాదేవీలు నిర్వహించి రూ. 42.31 కోట్ల లాభాలు సాధించినట్లు పేర్కొన్నారు. గతంలో ఎన్నడూ లేనంతగా ఎన్‌పీఏ 1.85 శాతం నుంచి 1.38 శాతానికి తగ్గించుకొని 0.47 శాతం పురోగతి సాధించినట్లు తెలిపారు. రైతులకు రూ.614 కోట్ల రుణాలను అందించినట్లు చెప్పారు. ఎన్ ఎల్‌ఏం ద్వారా గొర్రెలు, నాటు కోళ్ల పెంపకానికి రుణాలు ఇస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం 36 బ్రాంచ్‌లు ఉండగా, అదనంగా తిప్పర్తి, అత్మకూర్, గరిడేపల్లి, నారాయణపురం, దామరచర్ల మండలాల్లో కొత్త బ్రాంచీల ఏర్పాటుకు ఆర్‌బీఐ అనుమతి ఇచ్చిందని పేర్కొన్నారు. మిర్యాలగూడ-2, శాలిగౌరారం, మోతె, పెద్దవూర, చిలుకూరు, నాంపల్లిలో బ్రాంచీల ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపామని, త్వరలో అనుమతి వస్తుందని చెప్పారు. సమావేశంలో బ్యాంక్ సీఈఓ శంకర్‌రావు, డీజీఎం నర్మద, డైరెక్టర్లు పాశం సంపత్‌రెడ్డి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

త్వరలో కొత్త రేషన్ కార్డులు పంపిణీ చేస్తాం

● ఎమ్మెల్యే వేముల వీరేశం

నకిరేకల్ పట్టణంలోని సన్నబియ్యం పంపిణీని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే వేముల వీరేశం, అదనపు కలెక్టర్ శ్రీనివాస్

నకిరేకల్/కట్టంగూర్/కేతేపల్లి/చిట్యాల/నార్కట్‌పల్లి ఏప్రిల్ 2 : అర్హులైన పేదలందరికీ త్వరలో 30 లక్షల రేషన్‌కార్డులు పంపిణీ చేస్తామని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. బుధవారం నకిరేకల్ పట్టణంలోని 1,13 వార్డుల్లో , కట్టంగూర్, అయిటిపాముల, ముత్యాలమ్మగూడెం గ్రామాల్లో, కేతేపల్లి, చిట్యాల, నార్కట్‌పల్లి మండల కేంద్రాల్లో సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే వీరేశం, జాయింట్ కలెక్టర్ శ్రీనివాస్‌తో కలిసి ప్రారంభించారు. కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్ బోళ్ల వెంకట్‌రెడ్డి, బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ పూజర్ల శంభయ్య, మున్సిపల్ చైర్మన్ చౌగోని రజితాశ్రీనివాస్, మార్కెట్ కమిటీ చైర్మన్ గుత్తా మంజులామాధవరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ నాగులవంచ వెంకటేశ్వరరావు, తాసీల్దార్ ఎస్‌కే జమీరొద్దీన్, డీటీ యశ్వంత్ పాల్గొన్నారు. కట్టంగూర్‌లో మండల ప్రత్యేకాధికారి కోటేశ్వర్‌రావు, తాసీల్దార్ గుగులోతు ప్రసాద్, ఎంపీడీఓ పెరుమాళ్ల జ్ఞానప్రకాశ్‌రావు, సివిల్ సప్లయ్ డీటీ రాచకొండ జ్యోతి, మాజీ జడ్పీటీసీలు మాదయాదగిరి, సుంకరబోయిన నర్సింహ, మాజీ ఎంపీపీ రెడ్డిపల్లి వెంకటమ్మసాగర్ పాల్గొన్నారు. కేతేపల్లిలో మార్కెట్ చైర్మన్ గుత్తా మంజులామాధవరెడ్డి, తాసీల్దార్ మధుసూదన్‌రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

ప్రారంభించిన 15 నిమిషాలకే బంద్

నకిరేకల్ : పట్టణంలోని 13వ, 1వ వార్డుల్లోని రేషన్ షాపుల ద్వారా సన్నబియ్యం ఇచ్చే పథకాన్ని ఎమ్మెల్యే వేముల వీరేశం, జాయింట్ కలెక్టర్ శ్రీనివాస్ ప్రారంభించారు. అయితే 1వ వార్డులోని రేషన్ షాపులో పంపిణీ ప్రారంభించిన 15 నిమిషాలకే డీలర్ షాపు బంద్ చేశారు. దాంతో సన్నబియ్యం కోసం వచ్చిన లబ్ధిదారులు అసహనానికి గురై డీలర్‌ను నిలదీశారు.

సన్న బియ్యాన్ని సద్వినియోగం చేసుకోవాలి : ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

అడవిదేవులపల్లి : మాట్లాడుతున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

మిర్యాలగూడ/అడవిదేవులపల్లి, ఏప్రిల్ 2: ప్రభుత్వం పేదలకు రేషన్ దుకాణాల ద్వారా పంపిణీ చేస్తున్న సన్న బియ్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. బుధవారం మిర్యాలగూడ పట్టణంలోని ఇందిరమ్మ కాలనీ, అడవిదేవులపల్లిలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ఆయన ఎమ్మెల్సీ కెతావత్ శంకర్‌నాయక్‌తో కలిసి ప్రారంభించి మాట్లాడారు. ప్రభుత్వం పేదల ఆకలి తీర్చేందుకు సన్నబియ్యం పంపిణీ చేస్తుందన్నారు. కార్యక్రమంలో అధికారులు, నాయకులు, డీలర్లు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

CHANGE OF NAME
I, KASIREDDY RAMADEVI, W/o. Kasireddy Narsimha Reddy, R/o. 7-179/6, 'X' Road, Thirumalagiri (V) & (M), Suryapet (D), Telangana - 508 223. My Passport Recorded as KASIREDDY RAMADEVI, W/o. Narsimha Reddy. My Education all Certificates mentioned MOOLA RAMADEVI, W/o. Narsimha Reddy. Now I am declaring that My Name is **MOOLA RAMADEVI.**

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/- ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available Minimum 4 Lines, Extra Line - Extra Amount 5% GST అదనం
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం, గ్రా: చర్లపల్లి, మం: నల్లగొండ.
నల్లగొండ : 9182777626 | నల్లగొండ : 9182777635 | దేవరకొండ : 9182777635
హాలియా : 9182777059 | సూర్యాపేట : 9182777630 | భువనగిరి : 9182777638
మిర్యాలగూడ : 9182777059 | కోదాడ : 9182777630 | తుంగతుర్తి : 9182777638

5న నల్లగొండలో 'యువతేజం' మెగా జాబ్ మేళా

● ఎస్పీ శరత్‌చంద్ర పవార్

జాబ్‌మేళా పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఎస్పీ శరత్‌చంద్ర పవార్, పోలీసు అధికారులు

నీలగిరి, ఏప్రిల్ 2 : జిల్లాలోని నిరుద్యోగ యువత కోసం జిల్లా పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 5న నల్లగొండలోని జిల్లా పోలీస్ కార్యాలయంలో 'యువతేజం-మెగా జాబ్‌మేళా నిర్వహించనున్నట్లు ఎస్పీ శరత్ చంద్ర పవార్ తెలిపారు. బుధవారం తన చాంబర్‌లో మేగా జాబ్‌మేళా పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. జాబ్ మేళాలో సుమారు వంద కంపెనీల్లో 2500 ఉద్యోగాలకు అభ్యర్థులను ఎంపిక చేయనున్నట్లు చెప్పారు. ఉదయం 9 నుంచి సాయంత్ర 5 గంటల వరకు నిర్వహించే జాబ్ మేళాలో పాల్గొనే నిరుద్యోగులు తమ స్టేషన్ పరిధిలో పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు. జాబ్‌మేళాలో ఎంపికైన వారికి రూ.13వేలకు పైగా వేత నం లభిస్తుందని పేర్కొన్నారు. జాబ్‌మేళాను నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో అడిషనల్‌ఎస్పీ రమేశ్, సీఐలు రాజశేఖర్‌రెడ్డి, రాఘవరావు, ఎస్ఐ సైదాబాబు, ఆర్‌ఐలు, ఏఆర్‌ఐలు పాల్గొన్నారు.

ర్యాష్ డ్రైవింగ్ చేసిన యువకుడి అరెస్ట్

నీలగిరి, ఏప్రిల్ 2 : కారుతో ఓవర్‌స్పీడ్, ర్యాష్ డ్రైవింగ్‌తో ప్రజలకు ఇబ్బంది కలిగేలా ప్రవర్తించిన యువకుడిని మంగళవారం రాత్రి టూటౌన్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఎన్‌జీ కళాశాల రోడ్డుపై ర్యాష్ డ్రైవింగ్ చేయడంతోపాటు విధి నిర్వహిస్తున్న కానిస్టేబుల్ విజయ్ పట్ల అసభ్యకరంగా ప్రవర్తించాడు. దాంతో ట్రాఫిక్ కానిస్టేబుల్ ఫిర్యాదు మేరకు పట్టణానికి చెందిన సాయి ప్రశాంత్‌ను పోలీసులు అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసినట్లు టూటౌన్ ఎస్ఐ సైదులు తెలిపారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలు వెంటనే ప్రారంభించాలి

నల్లగొండ రూరల్, ఏప్రిల్ 2: నల్లగొండ మండలంలో ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాలను తక్షణమే ప్రారంభించాలని మాజీ జడ్పీటీసీ తుమ్మల రాధా లింగస్వామి బుధవారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతులు ఇప్పటికే తాము పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకొచ్చి పోస్తున్నారని, ప్రభుత్వం సకాలంలో కొనుగోలు కేంద్రాలు ప్రారంభించక పోవడంతో వారు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. అకాల వర్షాలకు ధాన్యం తడిసే ప్రమాదం ఉందని, వెంటనే కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి, ధాన్యం కొనుగోళ్లు చేపట్టాలని డిమాండ్ చేశారు.

నీటి వృథాకు చెక్

● నల్లాలకు ఆన్ ఆఫ్‌లు ఏర్పాటు

సరిచేసిన నల్లా

నిడమనూరు, ఏప్రిల్ 2 : మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ నల్లాలకు ఆన్‌ఆఫ్‌లు లేక పోవడంతో తాగు నీరు వృథా అవుతున్న తీరుపై బుధవారం 'తాగు నీరు వృథా' శీర్షికన కథనం ప్రచురితమైంది. స్పందించిన అధికారులు కార్యదర్శికి ఆదేశాలు జారీ చేశారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పంచాయతీ కార్యదర్శి నర్సింహాచారి పలు వార్డుల్లోని పబ్లిక్ నల్లాలకు ఆన్‌ఆఫ్‌లు ఏర్పాటు చేయించారు.

బ్లాక్ స్పాట్‌ల గుర్తింపు

వేములపల్లి, ఏప్రిల్ 2: మండలంలోని బుగ్గబావిగూడెం, శెట్టిపాలెం, వేములపల్లి గ్రామాల్లో రోడ్డు భద్రత కమిటీతో కలిసి ఎస్ఐ డి.వెంకటేశ్వర్లు బుధవారం జాతీయ రహదారిపై బ్లాక్ స్పాట్లను గుర్తించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలు జరుగకుండా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. రాత్రి సమయంలో రహదారిపై వాహనాలను నిలుపకుండా పెట్రోలింగ్ నిర్వహిస్తున్నామన్నారు.

ఎల్ఆర్ఎస్ చెల్లింపునకు గడువు పెంపు

మిర్యాలగూడటౌన్, ఏప్రిల్2: రాష్ట్ర ప్రభుత్వం ఎల్ఆర్ఎస్ చెల్లింపులపై 25 శాతం రాయితీతో చెల్లింపునకు ఈ నెల 30 వరకు గడువు పెంచిందని మున్సిపల్ కమిషనర్ ఎండీ.యూసుఫ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ అనుమతులు పొందని వెంచర్లలో స్థలాలు కొనుగోలు చేసిన యజమానులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

నల్లగొండ సిటీ: జిల్లా కేంద్రంలోని పంచముఖి హనుమాన్ ఆలయం, రామగిరి, గాంధీనగర్, బీట్‌మార్కెట్, సీతారామచంద్రస్వామి ఆలయం, క్లాక్ టవర్, సావర్కర్ నగర్, ఎన్‌జీ కాలనీ ప్రాంతాల్లో గురువారం ఉదయం 8 నుంచి 11 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ట్రాన్స్‌కో ఏడీఈ వేణుగోపాల్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలను వినియోగించుకోవాలి

● ఎమ్మెల్యే సామేల్

ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే సామేల్

శాలిగౌరారం, ఏప్రిల్ 2 : రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకొని మద్దతు ధర పొందాలని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్‌యార్డ్‌లో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రైతులు తమ ధాన్యాన్ని ఆరుబెట్టి కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని సూచించారు. కార్యక్రమంలో నల్లగొండ ఆర్డీఓ అశోక్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ పాదూరి శంకర్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ తాళ్లూరి మురళి, డీసీఓ పాత్యానాయక్, తాసీల్దార్ యాదగిరి, ఎంపీడీఓ జ్యోతిలక్ష్మి, ఏఓ సౌమ్యశృతి, మార్కెట్ కార్యదర్శి చీనానాయక్, పీఏసీఎస్ సీఈఓ నిమ్మల అంజనేయులుగౌడ్, వైస్ చైర్మన్ నరిగె నర్సింహ, డైరెక్టర్లు పాల్గొన్నారు.

ఐకేపీ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

● మార్కెట్ కమిటీ చైర్మన్ అంకతి సత్యం

ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న అంకతి సత్యం

నిడమనూరు, ఏప్రిల్ 2 : రైతుల కోసం ఏర్పాటు చేసిన ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని నిడమనూరు మార్కెట్ కమిటీ చైర్మన్ అంకతి సత్యం అన్నారు. మండలంలోని ముప్పారం గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బుధవారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. రైతులు నాణ్యమైన ధాన్యం తీసుకొచ్చి మద్దతు ధర పొందాలని సూచించారు. కార్యక్రమంలో నాయకులు యడవల్లి వల్లభ్‌రెడ్డి, యడవల్లి విజయ్‌కుమార్‌రెడ్డి, ఏపీఎం లక్ష్మీనారాయణ, నందికొండ మట్టారెడ్డి, ఆలంపల్లి మైసయ్య, మేరెడ్డి వెంకటరమణ పాల్గొన్నారు.

నల్లమల అడవిలో చెంచు కుటుంబాలకు సాయం

నల్లమల అటవీ ప్రాంతంలో చెంచు కుటుంబాలకు స్టీల్ సామాన్లు, దుస్తులు అందించిన సామాజికవేత్త శ్రీనివాస్

మిర్యాలగూడ, ఏప్రిల్ 2: నల్లమల అటవీ ప్రాంతంతో నివసిస్తున్న చెంచు కుటుంబాలను ఆదుకునేందుకు మిర్యాలగూడ విద్యుత్‌శాఖ ఉద్యోగులు ముందుకొచ్చారు. విద్యుత్ బీసీ రాష్ట్ర నాయకుడు, సామాజికవేత్త మారం శ్రీనివాస్ ఆధ్వర్యంలో బుధవారం మిర్యాలగూడ నుంచి ప్రత్యేక సేవా బృందం 'నల్లమల అడవుల్లో ఒక రోజు' కార్యక్రమం నిర్వహించింది. ఈ సందర్భంగా చెంచు కుటుంబాలకు రూ.5వేల విలువైన స్టీల్ సామాన్లు, చేనేత దుస్తులు, దుప్పట్లు అందించారు. కార్యక్రమంలో ఉద్యోగులు సుధాకర్‌రెడ్డి, బంగారు రవికుమార్, మల్లోజు పాండురంగ, ఎక్కలశెట్టి కృష్ణ, కుక్కల సతీశ్, రాజశేఖర్, కుసుమ విజయ, రాధిక, అరుణ్‌కుమార్, వెంకటేశ్, అశోక్, భాస్కర్, అరుణ్‌కుమార్, విజయ, శ్రీలత, ప్రభాకర్, నాగరాజు, కోటేశ్, బాలు పాల్గొన్నారు.

మిర్యాలగూడలో క్రైస్తవుల శాంతిర్యాలీ

ర్యాలీ నిర్వహిస్తున్న క్రైస్తవులు

మిర్యాలగూడటౌన్, ఏప్రిల్ 2: మిర్యాలగూడ నియోజకవర్గ క్రిష్టియన్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పాస్టర్ ప్రవీణ్‌కుమార్ మృతికి సంతాపంగా బుధవారం పట్టణంలోని ఆర్‌సీఎం చర్చి నుంచి రాజీవ్‌చౌక్ వరకు కొవ్వత్తుల ర్యాలీ నిర్వహించారు. ప్రవీణ్‌కుమార్ మృతి విషయంలో పోలీసులు నిష్పక్షపాతంగా విచారణ చేయాలని కోరారు. కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు ముండ్లగిరి కాంతయ్య, ప్రధాన కార్యదర్శి చిలుక విద్యాసాగర్, ఉపాధ్యక్షులు పుట్ట రోశయ్య, దైద సైదులు, జాయింట్ సెక్రటరీలు చెట్టుపల్లి హేంద్రీ మోజెస్, కాశీమల్ల చార్లెస్, బెంజిమెన్, ఎర్రమల దినేశ్ పాల్గొన్నారు.

పారా బ్యాడ్మింటన్ క్రీడాకారిణికి సన్మానం

సారికను సన్మానిస్తున్న అసోసియేషన్ సభ్యులు

మిర్యాలగూడ, ఏప్రిల్ 2: జాతీయ స్థాయి 7వ పారా బ్యాడ్మింటన్ పోటీలకు ఎంపికైన సారికను బుధవారం సన్మానించారు. ఎన్‌డీబీఏ అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ ప్రశాంత్, కార్యదర్శి పి.నవీన్, మిర్యాలగూడ బ్యాడ్మింటన్ అధ్యక్షుడు విక్రాంత్ రెడ్డి క్రీడాకారిణిని శాలువాతో సత్కరించి బ్యాడ్మింటన్ కిట్‌ను అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెలలో చెన్నైలో నిర్వహించే జాతీయస్థాయి పారా బ్యాడ్మింటన్ పోటీలకు సారిక ఎంపికైనట్లు తెలిపారు. భవిష్యత్‌లో ఆమెకు అన్ని విధాలా సాయం అందిస్తామన్నారు.

బీఆర్ఎస్ నాయకుడికి మాజీ ఎమ్మెల్యే భగత్ పరామర్శ

హాలియా : జక్కల చంద్రమ్మ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే నోముల భగత్‌కుమార్

హాలియా, ఏప్రిల్ 2 : అనుముల మండలం కొట్టాల గ్రామ బీఆర్ఎస్ అధ్యక్షుడు దుండిగల్ల చిన నర్సింహ తల్లి సాయమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. పాలెం మాజీ సర్పంచ్ జక్కల చంద్రమ్మ అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే నోముల భగత్‌కుమార్ బుధవారం ఆయా గ్రామాలకు వెళ్లి దుండిగల్ల సాయమ్మ, జక్కల చంద్రమ్మ చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు కూరాకుల వెంకటేశ్వర్లు, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నల్లగొండ సుధాకర్, నాయకులు బొమ్మిశెట్టి వెంకటేశ్వర్లు, దుండిగల్ల నర్సింహ, చేగొండి కృష్ణ, వీర్రాజు, సురభి రాంబాబు, యూత్ అధ్యక్షుడు కాట్నం నాగారాజుగౌడ్, రాయన బోయిన రామలింగయ్య ఉన్నారు.

గుర్రంపోడ్ : మండలంలోని వద్దిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు మేకల నాగిరెడ్డి, వద్దిరెడ్డి రవీందర్‌రెడ్డి మృతి చెందడంతో మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

వడదెబ్బ బారిన పడకుండా అవగాహన కల్పించాలి

● డీఎంహెచ్ఓ శ్రీనివాస్

రోగులతో మాట్లాడుతున్న డీఎంహెచ్ఓ పుట్ల శ్రీనివాస్

మాల్, ఏప్రిల్ 2: వేసవిలో ప్రజలు వడదెబ్బ బారిన పడకుండా అవగాహన కల్పించాలని డీఎంహెచ్ఓ పుట్ల శ్రీనివాస్ అన్నారు. బుధవారం చింతపల్లి మండలం గొడకొండ్లలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన తనిఖీ చేశారు. గర్భిణులకు, చిన్న పిల్లలకు సకాలంలో వాక్సిన్ వేయాలని సూచించారు. వైద్య సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. ఆయన వెంట వీటీనగర్ వైద్యాధికారి డాక్టర్ వంశీకృష్ణ, సూపర్ వైజర్లు, ఏఎన్‌ంలు, అశాకార్యకర్తలు పాల్గొన్నారు.

నీటి ఎద్దడి నివారణపై దృష్టి సారించాలి : డీఎల్‌పీఓ

రికార్డులు తనిఖీ చేస్తున్న డీఎల్‌పీఓ శంకర్‌నాయక్

మర్రిగూడ, ఏప్రిల్ 2 : గ్రామాల్లో నీటి ఎద్దడి నివారణకు ముందస్తుగా చర్యలు తీసుకోవాలని డీఎల్‌పీఓ శంకర్‌నాయక్ అధికారులకు సూచించారు. బుధవారం మండలంలోని తమ్మడపల్లి గ్రామాన్ని ఆయన తనిఖీ చేశారు. గ్రామంలోని డంపింగ్ యార్డు, నర్సరీ, వైకుంఠధామం, నీటి తొట్లను ఆయన పరిశీలించారు. గ్రామ పంచాయతీ రికార్డులను తనిఖీ చేశారు. ఇంటి పన్నుల వసూళ్లు పకడ్బందీగా చేపట్టాలని సూచించారు. అనంతరం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బందితో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. సమావేశంలో ఎంపీడీఓ జీసీ మునయ్య, ఎంపీఓ రవికుమార్, ఏపీఓ వివేక్ సాగర్ పాల్గొన్నారు.

కుమారుడిని ఇంటికి తీసుకొచ్చేందుకు వెళ్తూ..

● రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

తిప్పర్తి, ఏప్రిల్2: పదో తరగతి ముగియడంతో కుమారుడిని ఇంటికి తీసుకొచ్చేందుకు వెళ్తున్న వ్యక్తి రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన ఘటన మండలంలోని తిప్పలమ్మగూడెం స్టేజీ వద్ద బుధవారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. తిరుమలగిరి సాగర్ మండలం బోయగూడెం గ్రామానికి చెందిన వంగూరి శ్రీనివాస్(42) ప్రైవేట్ టీచర్‌గా పనిచేస్తున్నాడు. ఆయన కుమారుడు అర్వపల్లిలోని గురుకుల పాఠశాలలో పదవ తరగతి పరీక్షలు రాస్తున్నాడు. పరీక్ష ముగిశాక తన కుమారుడిని ఇంటికి తీసుకొచ్చేందుకు బైక్‌పై అర్వపల్లికి బయల్దేరడు. తిరుమలగిరి సాగర్ నుంచి కన్నెకల్ మీదుగా తిప్పర్తిలోని తిప్పలమ్మగూడెం స్టేజీ వద్దకు చేరగానే మిర్యాలగూడెం నుంచి నల్లగొండ వైపు వెళ్తున్న షిఫ్ట్ డిజైర్ కారు ఢీకొట్టింది. దాంతో శ్రీనివాస్ తలకు బలమైన గాయాలు కావడంతో స్థానికులు నల్లగొండ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ సాయంత్రం మృతి చెందాడు. మృతుడికి భార్య, కుమారుడు, కూతురు ఉన్నారు. మృతుడి బావమర్ది అనిల్ ఫిర్యాదు మేరకు ఎస్ఐ సాయిప్రశాంత్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

12వ బెటాలియన్‌లో చలివేంద్రం

గట్టుప్పల్‌లో చలివేంద్రం ప్రారంభిస్తున్న కర్నాటి వెంకటేశం

నీలగిరి, ఏప్రిల్2 : జిల్లా కేంద్రం సమీపంలోని 12వ బెటాలియన్‌లో జగిని టెక్స్‌టైల్స్, జగిని దంతవైద్యశాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని బుధవారం కమాండెంట్ కె.వీరయ్య ప్రారంభించారు. కార్యక్రమంలో డాక్టర్ ఆదిత్య, అసిస్టెంట్ కమాండెంట్ నర్సింగ్ వెంకన్న, ఆంజనేయరెడ్డి, ఆర్ఐలు కృష్ణ, అర్జున్‌రావు, రాజు, యుగేంధర్, ప్రవీణ్, ఆర్ఎస్ఐలు నాగరాజు, కృష్ణ ప